www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 26 జూన్ 2023
5
తిరుపతి



త్వరలోనే మీ అరాచకాలకు స్వస్తి

యువగళం రోడ్ షోలో నారా లోకేష్

ప్రజాశక్తి- నాయుడుపేట: 137 రోజులుగా కొనసాగుతున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఆదివారం సూళ్లూరుపేట నియోజకవర్గంలోని నాయుడుపేట మండలంలో శనివారం సాయంత్రం ప్రవేశించింది. శనివారం రాత్రి మేనకూరులో విడిది చేసి ఆదివారం సాయంత్రం నుంచి పాదయాత్ర కొనసాగించారు. నాయుడుపేట మండలం మేనకూరు, తిమ్మాజి కండ్రిగ మీదుగా నాయుడుపేట చేరుకుని గాంధీ మందిరం వద్ద రోడ్ షో నిర్వహించారు. రోడ్ షోలో పాల్గొన్న ప్రజలను ఉద్దేశించి లోకేష్ మాట్లాడుతూ జగన్ పాలనలో అరాచకాలు, అక్రమాలు ఎక్కువయ్యాని, గంటకో హత్య, రోజుకో కిడ్నాప్, పూటకో రేప్‌లతో వైసిపి నాయకులు దుర్మార్గాలు చేస్తున్నారని వైసీపీ నాయకులపై నిప్పులు చెరిగారు. యువగళం పాదయాత్ర మొదలుపెట్టాక జగన్ ప్రభుత్వం అవసరంలేని మూడు కార్యక్రమాలు చేపట్టి ప్రజలను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ పాలనలో ఏ ఒక్కరికి భద్రత లేకుండా పోయిందని, వైసీపీ నాయకులు గుండాలా తయారయ్యారని ప్రజల్ని రాక్షసంగా తగలబెట్టేస్తున్న అడ్డుచెప్పే నాథుడు లేడని ఇందుకు మొన్న జరిగిన అమర్నాథ్ గౌడ్ హత్య నిదర్శనమని అన్నారు. తమ నాయకులు ఒక మనిషిని నిర్దాక్షిణ్యంగా తగలబెట్టేసిన కనీసం శవాన్ని చూసేందుకైనా వెళ్లలేని ఇతను సైకో ముఖ్యమంత్రిని అభివర్ణించారు. వైసిపి నాయకులు కనిపిస్తే ప్రజలు చెప్పులతో కొట్టే పరిస్థితులు ఎదురవుతున్నాయని ఎద్దేవా చేశారు. అయినా కూడా వైసీపీ నాయకులు సిగ్గులేకుండా గడపగడపకు ఇంటింటికి జగన్ అంటూ రకరకాల పనికిమాలిన కార్యక్రమాలతో ప్రజలను నానా రకాలుగా ఇబ్బందులు గురిచేసే కార్యక్రమాలు చేపడుతున్నారని మాకొద్దు జగన్ అంటూ ప్రజలు తలలు బాదుకునే పరిస్థితులకు దిగజారిపోయారని అన్నారు. ఈ సైకో పాలనలో ఏం అభివద్ధి జరిగిందని ఇంటింటికి తిరిగి చెప్పాలనుకుంటున్నారని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో పోలవరం ప్రాజెక్టు లాంటి మన నాయకుడు నారా చంద్రబాబు నాయుడుతో మురికిగుంట లాంటి ఈ సైకో జగన్ కనీసం నిలబడే పరిస్థితి కూడా కనిపించదని అన్నారు. నీ దుర్మార్గాలకు తెర దింపే సమయం ఆసన్నమైందని అన్నపూర్ణ అలాంటి ఆంధ్రను మరో బీహార్‌గా మార్చేసిన మతిలేని పాలనకు ప్రజల తప్పక బుద్ధి చెబుతారని అన్నారు. ఈ సైకో జగన్కు రోజురోజుకి భయం ఎక్కువై తనలాంటి సైకో బ్యాచ్‌లను పెట్టి కోడిగుడ్లతో రకరకాలుగా పాదయాత్రలో ఎన్నో ఆటంకాలు కల్పించిన నీ కుయుక్తులన్నింటినీ మా పసుపు దళం అలఒకగా తిప్పుకుంటుందని గుర్తు చేశారు. ప్రజలందరూ రానున్న ఎన్నికల్లో వైసీపీ అరాచక పాలనకు చెంపపెట్టు లాంటి సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లా అధ్యక్షులు నర్సింగ్ యాదవ్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి మాజీ మంత్రి పరసా వెంకటరత్నం, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, పట్టణ టిడిపి నాయకులు శీరసనం భేటీ విజయభాస్కర్ రెడ్డి, నాయుడుపేట మున్సిపాలిటీ మాజీ చైర్‌పర్సన్ మైలారి శోభారాణి పాల్గొన్నారు.

స్టాంపుల కొరత

- బ్లాక్‌లో అధిక ధరలకు విక్రయాలు
- ఈసీ ఉంటేనే రిజిస్ట్రేషన్
- ఇబ్బందుల్లో క్రయ విక్రయదారులు

ప్రజాశక్తి- తిరుపతిటౌన్ : రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ముఖ్యమైన ఈసీ జారీకి మూడింతలు అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. అదేవిధంగా ఈ-స్టాంపింగ్ పేరుతో నాన్ జ్యూడిషియల్ స్టాంపుల కృతిమ కొరత కారణంగా వినియోగదారులు స్టాంపు వెడర్ల వద్ద బ్లాక్ మార్కెట్‌ల్లో విక్రయాల సాగిస్తు జేబులు నింపుకుంటున్నారు. జిల్లాలో నాన్ జూడిషియల్ స్టాంపుల కొరత తారాస్థాయికి చేరింది. రిజిస్ట్రేషన్, ఒప్పందాలు, తాకటు అఫీడవిట్ ఇతర అవసరాల కోసం ఉపయోగించే స్టాంపులు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో లభించడం లేదు. దీంతో ప్రజలు క్రయవిక్రయదారులు స్టాంపు వెండర్ల వద్ద అధిక ధరకు కొనుగోలు చేయాల్సి వస్తుంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సుమారు 32 సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయాలు ఉన్నాయి. అధికారిక లెక్కల ప్రకారం 300 మంది స్టాంపు వెండర్లు ఉండగా తిరుపతి అర్బన్, రూరల్ పరిధిలలో వందమంది ఉన్నారు. ఈస్టాంపింగ్ అమలుకు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోగా నాన్ జూడిషియల్ స్టాంపులు అందుబాటులో ఉంచకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చంద్రగిరి, రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో కేవలం రూ.20 స్టాంపులు మాత్రమే విక్రయిస్తున్నారు. రూ.50,100 స్టాంపులు అమ్మడం లేదు. కొన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రూ.20 స్టాంపులు కొసం ప్రజలు క్యూలో నిలబడి కోనుగోలు చేయాల్సి వస్తుంది. గతంలో స్టాంపు వెండర్లు కోనుగోలు చేసి అమ్మగా మిగిలిన రూ.50,100 స్టాంపులు బ్లాక్ మార్కెట్‌లో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా స్టాంపు వెండర్లు క్రయ,విక్రయదారుల బలహీనతను సొమ్ము చేసుకుంటూ స్టాంపులను అధిక ధరకలకు విక్రయిస్తు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. రూ.50 స్టాంపును రూ.200 నుంచి 300ల వరకు విక్రయిస్తున్నారు. రూ.100 స్టాంపులను రూ.400 నుంచి 500 వరకు రెట్టింపు ధరలకు విక్రయిస్తున్నారు.

ఈ- స్టాంపింగ్‌పై కొరవడిన అవగాహన

ఈ- స్టాంపింగ్ విధానంపై ప్రజలకు అవగాన కల్పించడంలో జిల్లా రిజిస్ట్రేషన్ శాఖాధికారులు విఫలమయ్యారు. జిల్లాలో ఈ- స్టాంపింగ్ విధానం అమలు చేయడంతో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. క్రయ,విక్రయదారులు ఆరోపిస్తున్నారు. నూతన విధానానికి అలవాటు పడే వరకు నాన్ జ్యూడిషియల్ స్టాంపులు అందుబాటులో ఉంటేనే బాగుంటుండేదని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వైట్ పేపరుపై ఈ-స్టాంపింగ్ అంటేనే వినియోగదారులు ఆసక్తి చూపడం లేదు. ఈ అంశంపై ప్రజల భయాలు, అపోహలు తొలగించి ఈస్టాంపింగ్ విధానం వల్ల ఉపయోగాలను చెప్పి అవగాహన కల్పించాలని కోరుతున్నారు. విలువైన భూములు, ఆస్తులు ఒప్పందాలు, రిజిస్ట్రేషన్ చేసుకునే క్రమంలో ఈ-స్టాంపింగ్ విధానంలో రిజిస్ట్రేషన్ చేసుకునేలా అధికారులు స్పందించడం లేదని విమర్శిస్తున్నారు.

ఈసీకి డిమాండ్

విలువైన భూములు, ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసుకునే కోనుగోలు, అమ్మకందార్లకు ఈసీచాలా కీలకం. క్రమ,విక్రయదారులు వారి ఆస్తులను రికార్డులో పరిశీలన చేసుకునేందుకు ఈసీ ఒప్పందాలు పత్రాలు రాసుకుని గడువులోపు రిజిస్ట్రేషన్ చేసుకోవడం పరిపాటి. అయితే సబ్‌రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయాలకి వచ్చే వినియోగదారులకు ఈసీ పేరిట చుక్కలు చూపిస్తున్నారు. కొన్ని సబ్‌రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో ఈసీ లేకుండానే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నా కొన్నింటిలో తప్పనిసరిగా అడుగుతున్నారు. ప్రభుత్వ జీవో ఏది లేకపోయిన ఈసీ కావాలనే సబ్ రిజిస్ట్రార్స్ డిమాండ్ చేస్తుండడంతో క్రయవిక్రయదారులు చేసేది లేక స్పాంట్ ఈసీ పేరిట పెద్ద ఎత్తున్న ఖర్చు చేస్తున్నారు. ఈక్రమంలో ఈసీ కోసం రూ.800 నుంచి 1000లు నుంచి ముక్కుపిండి అధికార్లు వసూలు చేస్తున్నారు. మీసేవ కేంద్రాల్లో రూ.240లు ఈసీ కోసం చలానా కట్టి ఆపై రిజిస్ట్రార్ కార్యాలయంలో స్పాట్ ఈసీ కోసం మరో రూ.800లు చెల్లిస్తున్నారు. రిజిస్ట్రార్ కార్యాలయాల్లో చోటుచేసుకుంటున్న అక్రమ వసూళ్లపై ఉన్నతాధికార్లు దృష్టి సారించాలని వినియోగదారులు కోరుతున్నారు.

రూ.80 వేల విరాళం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: బహదూర్ పేట నల్ల గంగమ్మకు వెండి కవచం తయారీకి రివర్ ఫ్రంట్ ఎస్టేట్స్ సభ్యులు ఆదివారం రూ.80 వేలు విరాళం అందించారు. ఆ మొత్తాన్ని ఆలయ కమిటీ చైర్మన్ కంఠా రమేష్‌కు అందజేసి వెండి కవచం తయారీకి ఖర్చు చేయాల్సిందిగా సూచించారు. సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, వెంకట్రామానాయుడు, విజయ్ నాయుడు, నాగేశ్వరరావు, కోదండం తదితరులు పాల్గొన్నారు.

బువ్వ కాదు భుక్తి కావాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: సాంప్రదాయల పేరుతో ప్రతి ఏటా నిర్వహించే ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి తిరుణాళ్ళలో ఎంఎం వాడ ప్రజలకు బండిలో బువ్వ పెడితే ఆకలి తీరి పోదనీ, భుక్తి కూడా కల్పించాలని దళితులు డిమాండ్ చేస్తున్నారు. తిరుణాళ్ళలో భాగంగా ఆదివారం భీముడు బండిలో బకాసురుడికి అన్నం తీసుకెళ్లే ఘట్టాన్ని నిర్వహించారు. ఆ అన్నాన్ని వృథాగా పారేయకుండా సమీపంలో ఉన్న ఎంఎం వాడ దళితలకు పంచి పెడుతున్నారు. అయితే ఇది తప్పనీ, మా మనోభావాలు దెబ్బతింటున్నాయంటూ ఆదివారం దళితులు బండిని అడ్డుకుని నిరసన తెలిపారు. మాకు ఒక్కరోజు బువ్వ పెడితే ఆకలి తీరదనీ, గుడిలో ఉద్యోగాలిస్తే ఉపాధి కలుగుతుందని వివరించారు. లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

సచివాలయ ఫెడరేషన్

కార్యదర్శిగా కోటేశ్వరరావు



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: గ్రామ, వార్డు సచివాలయ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీకాళహస్తి ప్రాంతానికి చెందిన తోటకూర కోటేశ్వరరావు నియమితులయ్యారు. ఆదివారం విజయవాడదలోని ఏపీ ఎన్జీవో భవన్‌లో గ్రామ, వార్డు సచివాలయం ఫెడరేషన్ ఆంధ్ర రాష్ట్ర నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా తోటకూర కోటేశ్వరరావుని నియమిస్తూ ఆ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి పాషా నియామక పత్రాన్ని అందజేశారు. కోటేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాననీ, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేలా చొరవ చూపుతానని అన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

అవార్డుల ప్రదానోత్సవం

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: లయన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 317 ఈ గవర్నర్ లయన్ వినుతాప్రకాష్ ఆధ్వర్యంలో 2022 -23 సంవత్సరానికి గాను వివిధ విభాగాలలో ఉచిత సేవాకార్యక్రమాలు అందించిన ఉత్తమ క్లబ్బులకు, క్లబ్ ప్రెసిడెంట్‌లకు అవార్డుల ప్రధానోత్సవ మహోత్సవ కార్యక్రమం బెంగళూరు పట్టణం, ఈస్ట్ కల్చరల్ అసోసియేషన్ ఇందిరా నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తిరుపతి లయన్స్ క్లబ్ న్యూ ఎక్టన్స్ క్లబ్ విభాగంలో టాప్ వన్ స్థానం దక్కించుకున్నదన్నారు. అదేవిధంగా తిరుపతి లయన్స్ క్లబ్ చేసిన సేవా కార్యక్రమాలకు గాను డిస్ట్రిక్ట్ గవర్నర్ స్పెషల్ అప్రిసియేషన్ అవార్డును గవర్నర్ వినుతా ప్రకాష్, లయన్స్ ఇంటర్నేషనల్ మాజీ డైరెక్టర్ వివి.కష్ణారెడ్డిల చేతుల మీదుగా తిరుపతి క్లబ్ ప్రెసిడెంట్ భీమినేని మునికష్ణ నాయుడు అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మునికష్ణ నాయుడు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా చేసిన సేవాకార్యక్రమాలకు గుర్తింపుగా గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మానవసేవయే మాధవసేవ, సేవలోని సంతప్తి ఉంటుంది.. సేవే పరమాత్మ అన్న ఆలోచనతో తాను సేవారంగాన్ని ఎంచుకోవడం జరిగిందన్నారు. క్లబ్ కార్యదర్శి చిత్రమోహన్, ట్రెజరర్ ముబారక్ బాషా, క్లబ్ సభ్యులు అందరి సహకారంతో ఈఅవార్డులు సాధించడం జరిగిందన్నారు. క్లబ్ సభ్యులు మోహన్ సుందరం, జోన్ చైర్మన్ ఎం.భాస్కర్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు

ప్రజాశక్తి - గూడూరు టౌన్: ఈనెల 30వ తేదీన వామపక్షాల ఆధ్వర్యంలో విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ గూడూరు డివిజన్ పరిధిలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ల వద్ద ధర్నాలు నిర్వహించనున్నట్లు వామపక్షాల రౌండ్‌టేబుల్ సమావేశంలో నాయకులు నిర్ణయించారు. ఆదివారం గూడూరు పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో వామపక్షాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఎడమ చేతితో పథకాల రూపంలో ప్రజలకు డబ్బులు ఇస్తూ కుడి చేత్తో వారి వద్ద నుండి పన్నుల రూపంలో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఎప్పుడో వాడిన కరెంటుకు సంబంధించి ఇప్పుడు డబ్బులు ప్రజల వద్ద నుంచి వసూలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజావ్యతిరేకతను కూడగట్టుకొని ఎన్నికల్లో ఓడిపోయారని ఆయన గుర్తుచేశారు. పెంచిన విద్యుత్‌ఛార్జీలను తగ్గించాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయని ఈక్రమంలో ఈనెల 30వ తేదీ తలపెట్టిన నిరసన కార్యక్రమాలకు పెద్దసంఖ్యలో వామపక్ష నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు సీపీఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ముత్యాలయ్య, సిఐటియు ఆటోకార్మిక సంఘం నాయకులు బివి.రమణయ్య, కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, ఎస్.సురేష్, సీపీఐ పట్టణ కార్యదర్శి కాలేష, నియోజకవర్గ కార్యదర్శి శశి, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఎంబెటి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వందవాసి నాగరాజు

దేశంలో తొలిసారిగా పిండ మార్పిడి పద్ధతిలో

సాహివాల్ దూడ జననం



ప్రజాశక్తి- తిరుపతి సిటీ: దేశంలో తొలిసారిగా పిండ మార్పిడి (సరోగసి) పద్ధతిలో ఒంగోలు ఆవుకు సాహివాల్ దూడ జన్మించినట్లు టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి తెలిపారు. తిరుపతిలోని ఎస్వీ గోశాలలో ఆదివారం ఈవో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి డాక్టర్ కెఎస్.జవహర్ రెడ్డి సూచనలతో టీటీడీ, ఎస్వీ పశువైద్య విశ్వవిద్యాలయం సంయుక్తంగా దేశావాళీ గోజాతులను అభివద్ధి చేయాలని గత ఏడాది ఎంఓయు కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మేలు రకమైన దేశావాళీ గోజాతిని అభివద్ధి చేసే క్రమంలో ఎస్వీ గోసంరక్షణ శాలలోని మేలు జాతి ఆవుల నుంచి అండం సేకరించి, ఎస్వీ పశువైద్య విశ్వవిద్యాలయంలోని ఐవిఎఫ్ ల్యాబ్‌లో కత్రిమంగా పిండాలను అభివద్ధి చేశారన్నారు. వీటిని టీటీడీ గోశాలలోని ఆవులలో ప్రవేశపెట్టి దేశంలోనే తొలిసారిగా విజయం సాధించినట్లు ఈవో తెలిపారు. ఈ ప్రక్రియలో శనివారం రాత్రి ఒంగోలు ఆవుకు జన్మించిన సాహివాల్ దూడకు పద్మావతి అని నామకరణం చేసినట్లు చెప్పారు. తిరుమల శ్రీవారి ఆలయంలో ధూపదీప నైవేద్యాలకు, నిత్యకైంకర్యాలకు అవసరమయ్యే పాలు, పెరుగు, వెన్న, నెయ్యిని దేశవాళీ ఆవుపాల నుంచి ఉత్పత్తి చేయాలని నిర్ణయించినట్లు తెలియజేశారు. ఇందుకోసం ఇప్పటికే 200 దేశీయ గోవులను దాతలు సమకూర్చారని, మరో 300 గోవులను సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. ఆవుల ఆరోగ్యపరంగా, అధిక పాలదిగుబడి దిశగా నాణ్యత కలిగిన దాణా తయారీ చేసుకోవడానికి ఇటీవలే గోశాలలో ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ ప్రారంభించినట్లు చెప్పారు. అదేవిధంగా గోశాలలో రోజుకు సుమారు 3వేల నుంచి 4 వేల లీటర్ల ఆవు పాలను ఉత్పత్తి చేయనున్నట్లు ఈవో తెలిపారు. రోజుకు 60కేజీల స్వచ్ఛమైన నెయ్యిని సాంప్రదాయ పద్ధతిలో తయారుచేసి స్వామివారి నిత్య కైంకర్యం, నైవేద్యాలకు వాడేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. గోశాలలోనే కాకుండా తిరుపతి పరిసర ప్రాంతాల్లో సేంద్రీయ పద్ధతుల్లో పండించిన పచ్చి మేతను కొనుగోలు చేసేందుకు కలెక్టర్‌తో సంప్రదించామని అన్నారు. రానున్న రోజుల్లో ఇంకా మెరుగైన ఫలితాలు పొందేందుకు వీలుగా నూతన షెడ్ల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు. ఎస్వీ పశువైద్య విశ్వవిద్యాలయం విసి డాక్టర్ పద్మనాభరెడ్డి మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాల్లో 324 మేలు రకమైన సాహివాల్ గోజాతి దూడలను ఉత్పత్తి చేయడం జరుగుతుందన్నారు. జేఈవో సదా భార్గవి, గో సంరక్షణ ట్రస్ట్ సభ్యులు రామ్ సునీల్ రెడ్డి, గో సంరక్షణ శాల డైరెక్టర్ హరినాథరెడ్డి, ఎస్వీ పశువైద్య విశ్వవిద్యాలయం డీన్ వీర బ్రహ్మయ్య, వెంకట్ నాయుడు పాల్గొన్నారు.

27న 'డయల్ యువర్ స్విమ్స్'

ప్రజాశక్తి- తిరుపతి సిటీ శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ హాస్పిటల్ తిరుపతిలో ఈ నెల 27న డయల్ యువర్ స్విమ్స్ కార్యక్రమం నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ వెంగమ్మ పాల్గొంటారని, స్విమ్స్ హాస్పిటల్‌పై మీ అభిప్రాయాలు, సలహాలు, సూచనలు, సందేహాలు, ఈ-ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా నేరుగా డైరెక్టర్‌తో మాట్లాడవచ్చునని పేర్కొన్నారు. ఇకపై ఈ కార్యక్రమం ప్రతినెలా చివరి మంగళవారం రోజున ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని, నెంబర్ 0877-2246188 ద్వారా మాట్లాడవచ్చు అని తెలిపారు.

హిమాలయా బేబీకేర్ ఆధ్వర్యంలో

ది ఆటోగ్రాఫ్స్ క్యాంపెయిన్

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: శిశు సంరక్షణ, శ్రేయస్సు విభాగంలో ప్రసిద్ధి చెందిన బ్రాండ్ హిమాలయ బేబీకేర్, విలువైన పితత్వానికి మద్దతు ఇస్తూ ది ఆటోగ్రాఫ్స్ క్యాంపెయిన్ను ప్రారంభించింది. స్థానిక తిరుమల బైపాస్ రోడ్డులో ఉన్న ఓ ప్రైవేట్ హోటల్లో విలేకరులతో సమావేశంలో హిమాలయా వెల్నెస్ కంపెనీ బేబీకేర్ బిజినెస్ హెడ్ ఎస్వి.చక్రవర్తి మాట్లాడుతూ బ్రాండ్ ఆటోగ్రాఫ్ పేరిట ఒక ఆలోచనాత్మక వీడియోను విడుదల చేశామన్నారు. ఇది తండ్రి, అతని బిడ్డల మధ్య విడదీయలేని కచ్చితమైన అనుబంధాన్ని వర్ణిస్తుంది. తండ్రులందరికీ ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలుపుతూ హిమాలయా బేబీకేర్ సందేశం అందించిందన్నారు. ఈక్యాంపెయిన్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తండ్రులు చేసిన అంకితభావం, త్యాగాలను గౌరవించేందుకు, స్మరించుకునేందుకు మేము ఒక అవకాశాన్ని తీసుకుంటాం అన్నారు. మనం పెరిగేకొద్దీ, మనం తరచూ విడిపోతామని, వివిధ కారణాలతో మన తండ్రుల నుంచే మనం వచ్చాము కనుక, ఆటోగ్రాఫ్ అనే మా క్యాంపెయిన్ ద్వారా మేము తండ్రి. అతని పిల్లల మధ్య ప్రేమను పునరుజ్జీవింపజేయాలని నిర్ణయించుకున్నాము. ప్రతిఒక్కరూ తమ తండ్రులకు తమ ప్రేమ కతజ్ఞతలు తెలియజేయమని ప్రోత్సహించాము. ఇది వారికి అపారమైన ఆనందాన్ని ఇస్తుంది అని అన్నారు.సంబంధాన్ని బలపరుస్తుంది కాబట్టి హదయాన్ని కదిలించే ఈ కథ ప్రజల హదయాలను తాకుతుందన్నారు. ఈఅందమైన బంధాలను రక్షించుకుంటూ... సంరక్షించడం ఎంత ముఖ్యమో చాటి చెబుతుందని మేము ఆశిస్తున్నామని పేర్కొన్నారు.

ఈస్ట్ పోలీస్ స్టేషన్ సిఐగా మహేశ్వర్ రెడ్డి

ప్రజాశక్తి- తిరుపతిసిటీ తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ సిఐగా మహేశ్వర్‌రెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం జిల్లా తాడిమర్రి మండలం దాడి తోట గ్రామంలో మహేశ్వర్ రెడ్డి జన్మించారు. 1996 బ్యాచ్ కర్నూలు జిల్లా జూపాడు బంగ్లా పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధుల్లో చేరారు. 2010 బేతంచెర్ల సీఐగా పదోన్నత పొంది పులివెందుల, రాయచోటి, కర్నూలు, జిల్లాలతో పాటు విజిలెన్స్‌లో విధులు నిర్వహించారు. కర్నూల్ జిల్లా ఆదోని రూరల్ సిఐగా విధులు నిర్వహిస్తున్న ఆయన తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ కు సీఐగా బదిలీపై వచ్చారు. ఆదివారం అయిన బాధితులు స్వీకరించారు.

మోదీ పాలనలో భారత్ ప్రతిష్ట పెరిగింది

మేధావుల సభలో దేవుసింగ్ చౌహాన్

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: ప్రధాని నరేంద్ర మోదీ అధికారం చేపట్టిన తరువాత ప్రపంచంలో భారతదేశ ప్రతిష్ట పెరిగిందని కేంద్ర సమాచార శాఖమంత్రి దేవుసింగ్ చౌహాన్ కితాబు ఇచ్చారు. మోదీ తొమ్మిది ఏళ్లపాలనలో 'సేవ-సుపరిపాలన-పేదల సంక్షేమం' అనే అంశంపై తిరుపతిలో ఆదివారం న్యూబాలాజీ కాలనీలోని మేక్ మై బేబి జీనియస్ స్కూలు అవరణలో జరిగిన మేధావుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నరేంద్ర మోదీ నీతి, అంకితభావం సేవాదకృథంతో ప్రణాళికాబద్ధంగా పాలన సాగించడం వల్ల ప్రపంచం భారత్ వైపు చూస్తోందని తెలిపారు. విశ్వ వ్యాప్తంగా ప్రజల ప్రాణాలకు ముప్పుగా పరిణమించిన కోవిడ్‌కు వ్యాక్సిన్ కనిపెట్టడంలో ప్రధాని విశేష కషి చేశారని చెప్పారు. పలువురు పలు రకాలుగా అనుమానాలు వ్యక్తం చేసినప్పటికీ 16 నెలల్లో కోవిడ్ వ్యాక్సిన్ కనిపెట్టగలిగామని చెప్పారు. బాలాకోర్టు దాడుల సందర్భంగా జరిగిన సర్జికల్ స్ట్రయిక్ సమయంలో చిక్కిన అభినయ్ బిందాను, మోదీకి భయపడి పాకిస్తాన్ సురక్షితంగా మనకు అప్పగించిన విషయం గుర్తు చేశారు. ఆర్థిక నిపుణుడు అయిన మన్మోహన్ సింగ్ ప్రధానికి ఉన్న సమయంలో దేశం ఆర్థికంగా దెబ్బతిన్నదన్నారు. మోదీ పాలనలో దేశం ఆర్థికంగా చాలా అభివద్ధి సాధించిందని, రామ జన్మ భూమిని అభివద్ధి పరచడంలో బిజెపి ప్రభుత్వం మాట నిలుపు కున్నదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివద్ధికి కూడా కేంద్రం ఇతోధిక సహాయ సహకారాలు అందిస్తున్నదని లెక్కలు కట్టి చెప్పారు. అయితే నేర చరిత్ర గల ఏపి సీఎం జగన్ మోహన్ రెడ్డి తన స్వార్థం కోసం నిధులను దారిమళ్లిస్తున్నారని ఆరోపణ చేశారు. కేంద్రం ప్రధానమైన రహదారులను ఆధునిక సౌకర్యాలతో నిర్మాణం చేస్తున్నదని అయితే జగన్ ప్రధానమార్గాలకు అనుసంధానంగా రోడ్లు నిర్మించలేదని తెలిపారు. తిరుపతి అభివద్ధి కోసం స్మార్ట్‌సిటీ తదితర 87 ప్రాజెక్టుల కోసం రూ.1680కోట్లు మంజూరు చేశామని చౌహాన్ చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన తిరుపతి జిల్లా అధ్యక్షులు ఎస్.దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత జిల్లా అన్ని రంగాలలో అభివద్ధి సాధించిందని చెప్పారు. ఐఐటి, ఐఐఎస్ఈఆర్ లాంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు, ఆరు వరుసల రహదారి వచ్చాయని తెలిపారు. రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాటకొండ విశ్వనాథ్, జిల్లా డాక్టర్ల విభాగం కన్వీనర్ డాక్టర్ నరేష్, మీడియా సమన్వయ కర్త ఎం సతీష్ రెడ్డి, కండ్రిగ ఉమ, కోలా ఆనంద్, ముని సుబ్రమణ్యం, డాక్టర్ శ్రీహరి, భాస్కర్, అజయ్ కుమార్, డాక్టర్ నారాయణ, 500 మందికి పైగా వివిధ రంగాల నిపుణులు పాల్గొన్నారు.

వెంకటగిరి: ఆదివారం వెంకటగిరి పద్మశాలి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర సమాచార శాఖమంత్రి దేవుసింగ్ చౌహాన్ పాల్గొని మాట్లాడారు. ఆంధ్ర సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల్ని మోసం చేస్తుందన్నారు. చేనేత కార్మికులకు నూలు, పట్టు వారికి కావాల్సిన సామాగ్రి పరికరాలపై 90శాతం రాయితీతో కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం 10% కలిపి లబ్ధిదారులకు ఇవ్వాల్సిన ఈ ప్రభుత్వం ఇవ్వకపోగా కేంద్రం నుండి వచ్చే నిధులను కూడా తమ ఖాతాలు కలుపుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులు చెప్పిన సమస్యలను విన్నా కేంద్రమంత్రి సానుకూలంగా స్పందిస్తూ వారి సమస్యలను ప్రధానమంత్రి దష్టికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. బిజెపి నెల్లూరు జిల్లా అధ్యక్షులు దయాకర్ రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ ఎస్-ఎస్ఆర్.నాయుడు, రంగినేని కష్ణయ్య, శ్రావణ్ కుమార్ యాదవ్, మురళి, భాస్కర్ రావు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలోని బహదూర్‌పేట నల్ల గంగమ్మ గుడి ఆలయ ప్రాంగణంలో శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్, ఎంజీఎం ఆసుపత్రి సంయుక్తంగా ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. బహదూర్ పేట ప్రాంతానికి చెందిన సుమారు 150 మందికి పైగా ప్రజలు శిబిరానికి హాజరై ఉచితంగా వైద్య సేవలు పొందారు. సీనియర్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ వివేక్ చైతన్య మాట్లాడుతూ శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్, ఎంజీఎం హాస్పిటల్స్ సంయుక్తంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. ముందస్తుగా రోగాలను గుర్తించి సకాలంలో నయం చేయడమే లక్ష్యంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంజీఎంలో అందుబాటులో ఉన్న అధునాతన అత్యవసర వైద్యాన్ని శ్రీకాళహస్తి ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆలయ కమిటీ ఛైర్మన్ కంఠా రమేష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కామేష్, సీనియర్ పాత్రికేయులు రవి, విసి వెంకటయ్య, నెల్లూరు శ్రీను, సూర్య కుమార్, బాలు, తేజ, ఎంజీఎం వైద్యులు దినేష్, ఉమా మహేశ్వర్ రావు, దిలీప్, అర్చన, సిబ్బంది మధు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజల ఆదరాభిమానాలను పొందిందని, రానున్న ఎన్నికల్లో వైసీపీని మళ్లీ ఆదరించేలా గృహ సారథులు కృతనిశ్చయంతో పనిచేయాలని మంగళం డివిజన్ వైసీపీ అధ్యక్షులు ప్రళయకావేరి నారాయణరెడ్డి సూచించారు. ఆదివారం మంగళం పరిధిలోని తిరుమల నగర్ పంచాయతీ సచివాలయంలో గ్రామ వాలంటీర్లు, గృహ సారథులతో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుమల నగర్ గ్రామపంచాయతీ ఇన్‌ఛార్జి గుండ్రాజు శివశంకర్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ పరిచయ కార్యక్రమంలో నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల వివరాలను తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ ఉపసర్పంచి తిరుమల ప్రసాద్ బాబు, వార్డు మెంబర్లు, వాలంటీర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

13 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాజంపేట- సానిపాయ అటవీ ప్రాంతం పరిధిలోని రెండు వేర్వేరు ఘటనల్లో 13 ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ మురళీధర్

ఆధ్వర్యంలో ఆర్‌ఐలు సురేష్ కుమార్ రెడ్డి, చిరంజీవులకు చెందిన బందాలు శనివారం కూంబింగ్ చేపట్టాయన్నారు. ఆర్ఎస్ఐ వినోద్ కుమార్ బందం సానిపాయ రేంజిలోని రాయవరం సెక్షన్ లో కూంబింగ్ నిర్వహిస్తుండగా ముదుంపాడు ప్రాంతంలో కొందరు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారన్నారు. దీంతో వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా దుంగలు పడేసి పారిపోయారన్నారు. ఆ ప్రాంతంలో ఐదు ఎర్రచందనం దుంగలు లభించాయని, మురళీధర్ రెడ్డి బందం రాజంపేట సమీపంలోని రోళ్ల మడుగు వద్ద కూంబింగ్ చేస్తుండగా జిల్లాకోన వద్ద ఎర్రచందనం దుంగలతో వెళుతున్న స్మగ్లర్లు కనిపించగా వీరిని సమీపించే సరికి దుంగలు పడేసి పారిపోయారని ఆ ప్రాంతంలో 8 దుంగలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ రెండు కేసులను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో సీఐ బాలకష్ణ, ఎస్ఐ మోహన్ నాయక్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు.

మంచి అలవాట్లతో ఆరోగ్యం పదిలం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఆరోగ్యకరమైన అలవాట్లను కలిగిన వారు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ వెంకటరమణ అన్నారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల కోసం కార్డియాక్, మెటర్నటీ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పలువురికి ప్రాథమిక వైద్య పరీక్షలతో పాటు ఈసీజీ, ఎకో వంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ నిరుపమ మాట్లాడుతూ నేడున్న జీవన ప్రయాణంలో ఒత్తిడి, ఆహారపు అలవాట్ల వల్ల గుండె సంబంధిత సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ముఖ్యంగా సమాజంలో ఎంతో కీలకమైన జర్నలిస్టులు ఒత్తిడిని అధిగమించేందుకు యోగ, ధ్యానం, వ్యాయామంపై దష్టి సారించాలని సూచించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు భాస్కర్ రెడ్డి, బాలచంద్ర మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం, వారి ఆరోగ్య సంరక్షణలో భాగంగా ప్రస్తుత కమిటీ ఆధ్వర్యంలో ప్రతి మూడు నెలలకోసారి మెడికల్ క్యాంపులను నిర్వహిస్తున్నామన్నారు. ఈ వైద్య శిబిరంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితోపాటు సీనియర్ జర్నలిస్టులు, కమిటీ జాయింట్ సెక్రెటరీ లావణ్య కుమార్, ఈసీ మెంబర్లు గల్లా మహేష్, సునీల్, పరందామరెడ్డి, కుమార్, మాజీ కోశాధికారి శివశంకరయ్య, పులిగోరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు పట్టణంలోని స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని ఆంధ్ర మహిళా మండలి గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ రోహిణి అన్నారు. ఆదివారం గూడూరు పట్టణంలోని డి.ఎన్.ఆర్

కమ్యూనిటీ హాల్‌లో రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ సి.ఆర్.రెడ్డి ఆసరా కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు సరుకులను పంపిణీ చేశారు.రొటేరియన్లు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, వాసు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి శిశు మందిరంలో ఆర్‌వో ప్లాంట్

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు పట్టణంలోని పూలతోట ప్రాంతంలోని సరస్వతి శిశు మందిరంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ హరి ప్రసాద్ దాతత్వంతో ఆర్.వో ప్లాంట్ ఏర్పాటు చేశారు. క్లబ్ అధ్యక్షులు కిరణ్ చక్రవర్తి, సీనియర్ సభ్యులు రఘురామి

రెడ్డి, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పి.వి.కష్ణయ్య, ముని గిరీష్ , శిశు మందిరం కమిటీ అధ్యక్షులు మురళి రెడ్డి, కార్యదర్శి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు ఓ నమ్మకం

ప్రాణాలు కాపాడటమే డాక్టర్ల ప్రథమ కర్తవ్యం - ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం

ఆరోగ్యమే నిజమైన ధనం - జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): వైద్యుడు దేవుడు కాదు.. ఓ నమ్మకం.. వైద్యం అందించి ప్రాణాలు కాపాడటమే ప్రథమ కర్తవ్యం.. పేదలకు సేవలందించడంలోనే వైద్యులకు సంతృప్తి ఉంటుందని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం అన్నారు. డాక్టర్స్ డే ను పురస్కరించుకొని ఇండియన మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ, తిరుపతి), ప్రజాశక్తి దినపత్రిక సయుక్తంగా ఆదివారం తిరుపతి-కరకంబాడి మార్గంలోని మంగళం పరిధిలోని రణధీరపురం గ్రామ పంచాయతీలోని అన్నమయ్య కళాక్షేత్రంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు దగ్గుమాటి శ్రీహరిరావు అధ్యక్షతన జరిగిన ఉచిత మెగా వైద్య శిబిరంలో విశిష్ట అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ మాట్లాడుతూ వైద్యో నారాయణో హరి అంటారు.. అలా అని వైద్యుడు దేవుడు కాదు.. తాను నేర్చుకున్న విద్యతో ప్రజల ప్రాణాలు కాపాడుతారని.. వీలైనంత వరకు ప్రాణాలు కాపాడడానికి మాత్రమే వైద్యులు ప్రయత్నిస్తారని.. కొన్ని సంఘటనలతో వైద్యులపై నిందలు మోపడం సరికాదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో క్లిష్టమైన కేసులను పరిష్కరించిన వైద్యులు కరోనా సమయంలో మరణించారన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం : కలెక్టర్

ఆరోగ్యమే నిజమైన ధనం అని.. పరిసరాల పరిశుభ్రతతోపాటు మంచి అలవాట్లను నేర్చుకోవాలని.. క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి అన్నారు. ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేయడం.. ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకున్న ప్రజాశక్తి సిబ్బందిని, ఐఎంఏ వైద్యులను అభినందిస్తున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం వేల కోట్లను వెచ్చిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల సంపూర్ణ ఆరోగ్యం కోసం వైద్య శిబిరాలను ప్రయోగాత్మకంగా నిర్వహిస్తున్నామని.. విజయవంతం అయితే రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడానికి ప్రభుత్వం యోచిస్తోందన్నారు. 40 నుంచి 45 వయస్సు కలిగిన మహిళలందరికీ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేస్తున్నామన్నారు. టీటీడీ దాతలతో ఇప్పుడున్న పింక్ బస్సులకు మరో రెండు బస్సులను అదనంగా అందించనున్నారని తెలిపారు. క్యాన్సర్ స్క్రీనింగ్ శాశ్వత పరీక్షల కోసం మూడు వైద్య కేంద్రాల్లో పరికరాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఐఎంఏ జాతీయ ఉపాధ్యక్షులు దగ్గుమాటి శ్రీహరిరావు మాట్లాడుతూ ఐఎంఏ 2003 నుంచి సామాజిక భాధ్యతగా గ్రామీణ ప్రాంతాలను దత్తత తీసుకుంటూ అక్కడి ప్రజలకు ఆరోగ్య సూచనలు, వైద్య సేవలను అందిస్తున్నామని తెలిపారు. 1770 బ్రాంచ్‌లతో 5 లక్షల మంది సభ్యులతో ఉన్న ఇండియన్ మెడికల అసోసియేషన్ దేశ వ్యాప్తంగా సామాజిక భాధ్యతగా వైద్య సేవలందిస్తోందన్నారు. ప్రజాశక్తి జిల్లా బాధ్యులు కందారపు మురళి మాట్లాడుతూ దాదాపు 3 వేల మంది నివసించే బీటీఆర్ కాలనీ ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలన్నారు. ఇలాంటి ప్రాంతంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడానికి ముందుకొచ్చిన ఐఎంఏ, ప్రజాశక్తికి అభినందనలు తెలిపారు. శిబిరంలో ప్రసూతి ఆస్పత్రి పర్యవేక్షణాధికారి పార్థసారధిరెడ్డి, ఐఎంఏ తిరుపతి ఉపాధ్యక్షులు యుగంధర్, వైద్యులు డాక్టర్ డీఎల్ వెంకటేష్, డాక్టర్ నాగేశ్వరరెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ సిరిమల, డాక్టర్ భవాని, డాక్టర్ ప్రవల్లిక, డాక్టర్ శ్రీతేజ, డాక్టర్ శృతిభాగ్యం, జనరల్ మెడిసన్ కదిరి నరేష్, శివజ్యోతి, ప్రజాశక్తి తిరుపతి ఎడిషన్ మేనేజర్ సీఎస్ ప్రసాద్, తిరుపతి డెస్క్ ఇన్‌ఛార్జి వనజ, తిరుపతి, చిత్తూరు జిల్లాల ఏడీవీటీ ఇన్‌ఛార్జీలు శ్రీనివాసులు, ప్రకాష్, సిబ్బంది రాధాకృష్ణ, సురేష్, గుణశేఖర్, మునిమోహన్, ప్రభాకర్, హరిప్రకాష్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన మార్షల్ ఆర్ట్స్ పోటీలు

ప్రజాశక్తి-క్యాంపస్: తిరుపతి వేదికగా ఈనెల 24 నుంచి 25 వరకు ఘనంగా 12వ జాతీయ స్థాయి తోంగ్-ఇల్-మూ-డో మార్షల్ ఆర్ట్స్ 2కె23 ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో ఓవరాల్ ఛాంపియన్షిప్ విజేతలుగా ఆంధ్రప్రదేశ్ జట్టు నిలిచింది. ద్వితీయ, తతీయ స్థానాలను పాండిచ్చేరి, మహారాష్ట్ర రాష్ట్రాలు కైవసం చేసుకొన్నాయి. ఈ పోటీలు వివిధ రాష్ట్రాల నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులతో ఎంతో అట్టహాసంగా జరిగాయి. కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా స్కి అండ్ స్నోబోర్డ్ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మహ్మద్ అర్షద్, కర్లింగ్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి మహమద్ డ్యానిష్, ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ మెనేజ్ మెంట్ అసోసియేషన్ రాయలసీమ జోన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ కోచ్ సయడ్ సాహెబ్,రాష్ట్ర రోలర్ స్కి అసోసియేషన్ చైర్మన్ ఎన్.విశ్వ చందన్ రెడ్డి,రాష్ట్ర గ్రప్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.సురేంద్ర రెడ్డి ,తిరుపతి ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఆంజనేయులు నాయుడు,తోంగ్-ఇల్-మూ-డో ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు ఇందు మరియు ప్రధాన కార్యదర్శి మణికంఠన్,కర్ణాటక రాష్ట్ర సెక్రెటరీ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం

ప్రజాశక్తి-గూడూరు రూరల్ : విందురు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ పాఠశాలల్లో ఆది శంకరాచార్య బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో 15 మంది పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఉచితంగా పుస్తక సామగ్రిని పంపిణీ చేశారు.

గిరిజన కుటుంబానికి తక్షణ సాయం

- 12 గంటల్లో ఆధార్, బర్త్ సర్టిఫికెట్ మంజూరు - రాష్ట్రంలోనే ఆర్డీవో చొరవ ఆదర్శప్రాయం

- ఆర్డీవో కిరణ్ కుమార్‌కు అభినందనల వెల్లువ

ప్రజాశక్తి-గూడూరు: గూడూర్ డివిజన్‌లో ఏ సమస్య ఉన్నా తక్షణమే పరిష్కరించేందుకు ఆర్డీవో కిరణ్‌కుమార్ చేస్తున్న కృషిని.. పేదలకు ఆపద్బాంధవుడుగా నిలుస్తున్నారని ప్రజలు కొని యాడుతున్నారు. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా ఆధార్ లేక ఇక్కట్లు పడుతున్న గూడూరు రూరల్ మండలం అయ్యవారిపాలెం గ్రామంలోని ఓ గిరిజన కుటుంబానికి చెందిన చిన్నారులకు కేవలం 12 గంటల్లోనే ఆధార్ కార్డు, సర్టిఫికెట్ మంజూరు చేసి స్ఫూర్తిదాయకమయ్యారు. అలాగే ఆ దంపతులకు చిల్లకూరు మండలం తిప్పగుంటపాలెం గ్రామంలో ఆధార్ కార్డు ఉండటంతో అక్కడ నుండి అయ్యవారిపాలెంకు మార్చి అందించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్నారన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందలేదని తెలిసిన వెంటనే ఇంటి దగ్గరే 11 రకాల సేవలందించేందుకు రూపకల్పన చేస్తున్నారన్నారు. గూడూరు రూరల్ మండల పరిధిలోని అయ్యవారిపాలెం గ్రామంలోని ఉపాధ్యాయురాలు శివ కళ స్కూల్ డ్రాప్స్ గుర్తించి విద్యార్థులను పాఠశాలలో చేర్పించేందుకు గిరిజన కాలనీకి వెళ్లగా అక్కడ రత్నమ్మ, పోలయ్యల దంపతులతో పాటు



ఇద్దరు విద్యార్థులకు ఆధార్ కార్డు లేక ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు చిన్నారులు అమ్మ ఒడికి దూరమయ్యారని గుర్తించారు. శనివారం సాయంత్రం 6 గంటలలోపు ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్ సిద్ధం చేసి స్థానిక ఆర్డీవో కార్యాలయంలో చిన్నారులకు అందించారు. చిన్నారులకు తినుబండారాలతో పాటు ఆ కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఆర్డీవోను ఉపాధ్యాయురాలు, గిరిజన కుటుంబం శాలువా కప్పి కతజ్ఞతలు తెలియజేశారు. డివిజన్లో ఏ సమస్య ఉన్నా అర్జీ రూపంలో వాట్సప్‌లో పంపినా తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: తిరుపతి ఎస్.వి.గవర్నమెంట్ పాలిటెక్నికల్‌లో చదివిన1973 -76 బ్యాచ్ మెకానికల్ ఇంజినీరింగ్ పూర్వ విద్యార్థులు 50 సంవత్సరాలు(గోల్డెన్ జూబ్లీ) పూర్తి అయిన సందర్భంగా పుత్తూరు రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ భవనంలో పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఒకరికొకరు తమ పూర్వ జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. కార్యక్రమంలో నమశ్శివాయరెడ్డి, విజయకుమార్, సోము ప్రకాష్, విశ్రాంతి ఉద్యోగుల అధ్యక్షులు భాస్కర్ రాజు, సభ్యులు పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు 1973-74 విద్యా సంవత్సరం పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ప్రతిభా పురస్కారాలు ఇచ్చారు. అలాగే పాఠశాలకు లైబ్రరీ సామాగ్రిని అందించారు. వేగూరు శ్రీధర్ రెడ్డి,హెచ్. ఎం. భారతి, చిల్లకూరు ఎంఈఓ రావూఫ్, ఇస్రో విశ్రాంత ఉద్యోగి ప్రసాద్ , రామ్మోహన్ రావు పాల్గొన్నారు .

గడపగడపలో ఎమ్మెల్యే కిలివేటికి నీరాజనం



ప్రజాశక్తి-ఓజిలి: గడపగడపలో సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్యకు ప్రజలు నీరాజనం పలుకుతున్నారు. కురుగొండ సచివాలయం పరిధిలోని మానమాల గ్రామంలో సర్పంచి ఉచ్చూరు జీవనారెడ్డి, ఉప సర్పంచ్ ఉచ్చూరు హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు. ఎంపీడీవో రజినీకాంత్, మండల స్థాయి అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'అనిల్ నోరు అదుపులో పెట్టుకో'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ నోరు అదుపులో పెట్టుకుని నారా లోకేష్ పై విమర్శలు చేయాలని టీడీపీ మహిళా విభాగం తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షురాలు చక్రాల ఉష హెచ్చరించారు. ఈ మేరకు ఆమె ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నెల్లూరులో రౌడీయిజం చేస్తూ బతికే అనిల్ కుమార్ యాదవ్ తన స్థాయిని మరచి నారా లోకేష్ ను విమర్శించడం హాస్యాస్పదమన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతూ సమస్యలు తెలుసుకుంటున్నారని చక్రాల ఉష చెప్పారు.

ఘనంగా ఈశ్వర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షులు జి.జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్.ఎన్.ధనపాల్ ఆధ్వర్యంలో పుత్తూరు పట్టణ ఐటీడీపీ కోఆర్డినేటర్ ఎం.ఈశ్వర్ యాదవ్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకలు రవికుమార్, మాధవ నాయుడు, బాబు నాయుడు, ప్రసాద్ నాయుడు, ఆనంద్, చెంచయ్య, మోహన్,° రఫీ, హమీద్ బాషా, బాలాజీ, రాము , సాయి, నాగరత్న, మోహన, రజిని, వెంకటేష్, రాజేంద్ర పాల్గొన్నారు.